



# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

**ANDHRA UNIVERSITY**

Accredited by NAAC With 'A' Grade

ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in

aulooksvizag2019@gmail.com

ఫోన్: 0891-2844000

August 20 - 26, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 80 | పేజీలు : 8


ఆంధ్రవిశ్వవిద్యాలయం మా మనసులో చెరగని ముద్ర వేసింది. ఇటు సౌకర్యాల కల్పన.. అటు భద్రతలో రాజీలేని నిర్ణయాలు చేస్తూ మా మదిని గెలుచుకుంది. దశాబ్దాలుగా క్యాంపస్‌లో స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ అందరి నమ్మకాన్ని చూరగొంది. పటిష్ట సంరక్షణ., ఆచార్యులు ప్రోత్సాహం., స్థానిక విద్యార్థుల ఆత్మీయ సహచర్యం., ఇలా అన్నింటా మాపై సొంతింటి ఆదరణ చూపించింది. తెలుగు సంస్కృతితో పాటు తోటి విదేశీ విద్యార్థుల భిన్న సంస్కృతులు, సాంప్రదాయల్లో భాగస్వామ్యలను చేస్తూ భారతీయతలోని భిన్నత్వంలో ఏకత్వం నినాదాన్ని చాటిచెప్పింది. ఇదీ ఏయూలో ఉన్నత విద్యనభ్యసిస్తున్న విదేశీ విద్యార్థుల మనోగతం. ఏయూ లుక్స్ ప్రత్యేక కథనం కొరకు జర్నలిజం విభాగ విదేశీ విద్యార్థుల సౌజన్యంతో జరిగిన అభిప్రాయాల సేకరణలో ఆంధ్రవిశ్వవిద్యాలయంపై వారి అంతరంగాన్ని విదేశీ విద్యార్థులు ఇలా ఆవిష్కరించారు.

జన్ని నరసింగరావు., వాసిరెడ్డి మోహన్.
ఏయూ జర్నలిజం విభాగ సీనియర్ విద్యార్థులు



# సొంతింటి ఆదరణకు ప్రతిరూపం.. ఆంధ్ర విశ్వవిద్యాలయం




- క్యాంపస్‌లో ఉన్నత విద్యాభ్యాసంపై విదేశీ విద్యార్థుల మనోగతం
- సొంతింటి ఆదరణకు ఏయూ ప్రతిరూపమంటూ కితాబు
- వెయ్యి మార్కు దాటిన ఏయూలో విదేశీ విద్యార్థుల సంఖ్య
- సౌకర్యాలు, భద్రత విషయంలో వర్సిటీ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ
- విదేశీ విద్యార్థులే ఏయూకు 'ఫారిన్ బ్రాండ్ అంబాసిడర్లు'..వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

వివరాలు 2,3లో

## ఆచార్య సీఆర్ రావుకు ఏయూ నివాళి



**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఏయూ పూర్వ విద్యార్థి, ఇంటర్నేష నల్ ప్రైజ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ అవార్డు గ్రహిత ఆచార్య సీఆర్ రావుకు ఆంధ్రవిశ్వవిద్యాలయం ఘన నివాళులర్పించింది. ప్రఖ్యాత శాస్త్రవేత్తగా ప్రసిద్ధి చెందిన ఆయన ఇటీవల ఆనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏయూ స్టాటస్టిక్స్ విభాగంలో వర్సిటీ ఆచార్యులు ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వర్సిటీకి ఆయన అందించిన సేవలను, దేశానికి తెచ్చిన గుర్తింపును కొనియాడారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, విభాగాధిపతి ఆచార్య బి.మునిస్వామి, ఆచార్య కె.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య జీవీ రవీంద్రనాథ్‌బాబు, ఆచార్య ఎం.ప్రసాదరావు, ఆచార్య ప్రసాదబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఏయూతో ప్రత్యేక అనుబంధం..

ఏయూ విద్యార్థిగానే కాకుండా 1977-85 మధ్య కాలంలో ఏయూ స్టాటస్టిక్స్ విభాగానికి ఆచార్య సీఆర్ రావు గౌరవ ఆచార్యునిగా సేవలు అందించారు. 1982లో ఏయూకి రూ.లక్ష విరాళంగా అందజేసి తన తండ్రి సీవీ నాయుడు పేరుతో గోల్డ్ మెడల్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది ఎమ్మెస్సీ స్టాటస్టిక్స్‌లో ప్రథమ ర్యాంకర్ గా నిలిచిన విద్యార్థికి ఏయూ బంగారు పతకాన్ని అందిస్తున్నారు. 2008, 2012ల్లో ఏయూలో జరిగిన అంతర్జాతీయ సదస్సుల్లో డాక్టర్ సీఆర్ రావు పాల్గొని కీలకోపన్యాసా లు చేశారు. ప్రతీ సం వత్సరం విద్యార్థులకు ఉపన్యాసాలు ఇచ్చి, తరగతులను బోధించేవారు. 2018లో ఏయూకు రూ.6 లక్షలు విరాళంగా అందజేసి స్మారకోపన్యాసం ఏర్పాటు చేయించారు. భారత్ వచ్చిన తరువాయి 5 లో

## ఏయూతో కెనడా సంస్థ ఎంఓయూ




**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో కెనడాకు చెందిన ఆరెంజ్ న్యూరో సైన్సెస్ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆరెంజ్ న్యూరోసైన్సెస్ సంస్థ సిఈఓ డాక్టర్ వినయ్ సింఘ్‌లు సంతకాలు చేసారు. కార్యక్రమంలో ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీని వాస రావు, సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు. అవగాహన ఒప్పందంలో భాగంగా డిజిటల్ థెరపీ సెంటర్ ఏర్పాటు, పరిశోధకులకు ఉచిత శిక్షణ అందించడం, రూ 10 లక్షలు విలువై థెరపీ లైసెన్స్‌ను ఏయూకు అందించనుంది. రెండు సంస్థలు సంయుక్తంగా విద్య, బోధన, పరిశోధన సంబంధ అంశాలలో కలసి పనిచేయాలని నిర్ణయించాయి.

## ఉత్తమ ర్యాకింగ్ కలిగిన వర్సిటీ ఏయూ



నేను ఎంచుకున్న కోర్సు పూర్తి చేయడానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం సరైన వేదిక. ఇక్కడ విద్యాభ్యాసం చేసిన ఎంతో మంది విదేశీ విద్యార్థులు మంచి ఉత్తీర్ణతతో డిగ్రీలు సాధించారు. ర్యాంకింగ్ ద్వారా దీన్ని బేరీజు వేసుకొని నేను ఏయూలో చేరేందుకు నా పేరు నమోదు చేయించుకున్నాను. విశ్వవిద్యాలయం వాతావరణం, బోధకులు అందరూ నాకు బాగా నచ్చారు. దేశీయ మిత్రులు మాపై ప్రేమ అనురాగాలు చూపించడం నాకు ఎంతగానో నచ్చింది.

– **కబీర్ ఆంటోనీ,** బీ–ఫార్మసీ, ఉగాండా.

## విద్య నైపుణ్యాలతో పాటు ఆధ్యాత్మిక నైపుణ్యం



ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్య నైపుణ్యాలు ఆధ్యాత్మిక వృద్ధి సాకారమయ్యింది. విశ్వ విద్యాలయంలో బోధకులు మాకు విద్యతో పాటు విభిన్న నైపుణ్యాలను అందిస్తున్నారు. వర్సిటీ ద్వారా నేను మంచి నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవడంతో పాటు విలువలతో కూడిన జీవన విధానాన్ని అధ్యాత్మిక భావాలను అలవరచుకోగలిగాను.

– **క్రాంతి లాన్,** పీహెచ్డీ ఆంథ్రోపాలజీ, వియాత్నం.

## ఇది నా అదృష్టంగా భావిస్తున్నా..



నేను ఆంధ్ర విశ్వావిద్యాలయంలో భాగస్వామి కావడం పట్ల నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. బలమైన నేపథ్యం ఉన్న ఈ విశ్వవిద్యాలయంలో నా భవిష్యత్తుకు మంచి ప్రణాళికతో పాటు ఉన్నతమైన పురోగతి లభిస్తుందన్న నమ్మకం నాకు ఉంది. ఈ విశ్వవిద్యాలయంలో స్నేహ పూర్వక వాతావరణం నన్ను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇక్కడ విద్యాభ్యాసానికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మా దేశం నుంచి వచ్చిన నాలాంటి ఎందరో విద్యార్థులను ఏయూ ఉన్నత విద్యావంతులుగా నిలిపింది.

– **మార్క్ కైబర్ కింబో,** ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, కెన్యా.

## ఏయూ.. ఒక అంతర్జాతీయ సన్నిహిత సంస్థ



ఆంధ్ర విశ్వవిద్యాలయం అంతర్జాతీయం పేరొందిన ఒక స్నేహపూర్వకమైన విద్యా సంస్థ. ఇది ఒక ప్రత్యేకమైన విశ్వవిద్యాలయం గా అన్ని దేశాల్లో వెలుగొందుతుంది. ఇక్కడ అనేక సంప్రదాయాలు వారు అనేక భాషలు వారు ఉన్నారు. వారి నుంచి ఎంతో నేర్చుకునేందుకు వర్సిటీ దారులు వేస్తోంది. భారతీయతలోని భిన్నత్వంలోని ఏకత్వాన్ని చాటుతోంది. అందుకే ఏయూను అంతర్జాతీయ సన్నిహిత సంస్థగా భావిస్తాను.

– **ఆర్లాండ్ డేవిడ్,** మాస్టర్ ఆఫ్ కంప్యూటర్స్ అప్లికేషన్స్.



వారు పండించిన మామిడి తొలి ఫలం వైస్ ఛాన్సలర్‌కు అందిస్తున్న విదేశీ విద్యార్థులు

# అన్నింటా.. అదిరే భాగస్వామ్యం

ఆంధ్రవిశ్వవిద్యాలయం విదేశీ విద్యార్థుల సొంతింటి ఆప్యాయతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. పటిష్టమైన ఉన్నత విద్యతో పాటు వసతి గృహాల్లో వారి ఆసక్తి మేరకు అన్ని అంశాల్లో ప్రోత్సహిస్తోంది. వారి అభిరుచికి అనుగుణంగా వర్సిటీ ప్రాంగణంలో మొక్కలు పెంచడం, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, గాంధీయన్ స్టడీస్ సెంటర్ల ద్వారా వారిని చైతన్యవంతులను చేసేందుకు ప్రోత్సహం అందిస్తోంది. భారత్‌తో పాటు తోటి విదేశీ విద్యార్థులు సంస్కృతి, సాంప్రదాయ కార్యక్రమాల్లో వారిని భాగస్వాములుగా నిలుపుతోంది. అన్నింటా వారికి స్వేచ్ఛను అందిస్తూనే... ఉన్నత విద్యతో కూడిన విజ్ఞానాన్ని అందిస్తూ వారి మన్ననలు అందుకుంటోంది.



వారి దేశ సాంప్రదాయ వేషధారణలో వియాత్నం విద్యార్థులు




ఏయూలో జరిగిన సాంస్కృతిక సంమ్మేళనంలో వారి జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ




# 50 దేశాలు, 1006 మంది విద్యార్థులు

ప్రస్తుతం ఆంధ్రవిశ్వవిద్యాలయంలో 50 దేశాలకు చెందిన 1006 మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది ఆసియా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా ఉంటున్నారు. ఇందులో ప్రధానంగా ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, ఇథియోపియా, జాంబియా, టాంజానియా, సిరియా, సూడాన్, అంగోలా, సోమాలియా, బొత్సవానా, బంగ్లాదేశ్, నేపాల్, కెన్యా, సౌత్ ఆఫ్రికా, వియాత్నాం. జోర్డాన్, మారిషస్, మడగాస్కర్, ఈజిప్ట్, పాలస్తీన దేశాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా ఉంటున్నారు. ఎక్కువ మంది ఏయూ ఇంజినీరింగ్ విభాగాల్లో విద్యనభ్యసించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో పాటు ఎంబీఏ, కామర్స్, లా, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఆంథ్రోపాలజీ, ఎకనామిక్స్ ఇలా పలు విభాగాల్లో వీరి ప్రవేశాలు అధికంగా ఉంటున్నాయి. వర్సిటీ యంత్రాంగం విదేశీ విద్యార్థుల భద్రత, సౌకర్యాలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. దీంతో పాటు భోధన, స్నేహపూర్వక వాతావరణం విషయంలో ఏయూ పూర్వవిద్యార్థులైన ఆయా దేశాల విద్యార్థుల ప్రోత్సాహం, సలహాలతో ఎక్కువ మంది ఉన్నత విద్యనభ్యసించేందుకు ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని కేరాఫ్‌గా మార్చుకుంటున్నారు.

**ఆంధ్రా యూనివర్సిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశాల వివరాలు ఇలా**

| విద్యాసంవత్సరం | విద్యార్థుల సంఖ్య |
|---|---|
| 2018 - 19 | 238 |
| 2019 - 20 | 199 |
| 2020 - 21 | 265 |
| 2021 - 22 | 214 |
| 2022 - 23 | 325 |

## సొంతింటి ఆదరణకు ప్రతిరూపం.. ఏయూ



ఉన్నత విలువలతో కూడిన విద్యాబోధన అందించడంలో ఆంధ్ర విశ్వవద్యాలయం అగ్రగామిగా నిలుస్తోంది. విదేశీ విద్యార్థులను వారి పిల్లలు మాదిరిగా ఇక్కడ ఆచార్యులు, వార్డెన్లు భావిస్తారు. మా ఆరోగ్యం సమాచారాలు ఎప్పటికప్పుడు విచారిస్తుంటారు. ఇలాంటి విశ్వవిద్యాలయంలో నేను భాగం కావడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను.

– **నంపిలో జూలు,**
బ్యాచిలర్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, సౌత్ ఆఫ్రికా

## స్నేహపూర్వక సంస్కృతికి వారధి ఏయూ



నేను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యభ్యసించడం నా చిరకాల స్వప్నంగా భావించాను. ఇందుకు ఎంతో ఆత్రుతగా ఎదురు చూశాను. ఎట్టకేలకు నా చిరకాల వాంఛ నెరవేరింది. ఇక్కడ చదవడం నాకు ఆనందాన్నిచ్చింది. నాకు ఇక్కడ చాలా మంది విదేశీ మిత్రులు పరిచయం అయ్యారు. మేమంతా ఒకే కుటుంబంగా ఉంటున్నాం. వారి ప్రేమానురాగాలు నన్ను కట్టిపడేశాయి. ఏయూ ద్వారానే ఈ తరహా సంస్కృతి సాధ్యమైంది.

– **ఫ్రాన్సిస్కు మై రండ,**
స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్, అంగోల

## నా జీవన ప్రగతికి చిరునామా..



నా ధ్యేయాలు, లక్ష్యాలు నేరవేర్చుకోవాలనే ఆకాంక్షతో నేను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేరాలని భావించాను. నా లక్ష్యం దిశగా ఏయూలో నా జీవన ప్రగతికి సరైన పునాది పడతుందన్నది నా నమ్మకం. నా నమ్మకానికి అనుగుణంగానే నా భవిష్యత్‌కు ఆంధ్ర విశ్వవిద్యాలయం బాటలు వేసింది. నా ఉన్నత భవిష్యత్‌కు చిరునామాగా నిలిచింది.

– **రోడ్నీ చెసెంబె,**
మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, ఇథియోపియా

# విదేశీ విద్యార్థులే
# ఏయూకు బ్రాండ్ అంబాసిడర్లు


రిలీవింగ్ సందర్భంగా ఒకరికి ఒకరు అభినందనలు తెలుపుకుంటూ

ఏయూలో ఉన్నత విద్యను అభ్యసించిన విదేశీ విద్యార్థులే ఆంధ్రవిశ్వ విద్యాలయా నికి విదేశీ బ్రాండ్ అంబాసిడర్లని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. ఏయూను విదేశీ పర్యాటకులు సందర్శించిన సందర్భాలతో పాటు వర్సిటీలో విదేశీ విద్యార్థుల భాగాస్వామ్యంతో జరిగే ప్రతి కార్యక్రమంలోను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఈ విషయాన్ని స్పష్టం చేశారు. విదేశీ విద్యార్థులకు అత్యంత భద్రతతో కూడిన స్నేహపూర్వక వాతావరణాన్ని ఆంధ్రవిశ్వవిద్యాలయం అందిస్తోందని వీసీ వెల్లడించారు. ఈ విషయంలో వర్సిటీ యంత్రాంగం రాజీలేని నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. దశాబ్ధాలుగా ఏయూలో విదేశీ విద్యార్థులకు ఒక్కసారి కూడా ఎలాంటి భద్రతాపరమైన సమస్య ఎదురుకాకపోవడమే ఇందుకు నిదర్శమన్నారు. వర్సిటీలోని విదేశీ విద్యార్థుల కోసం ఆర్కిటెక్చర్ పరంగా పలు వసతిగృహాలు వినూత్నంగా నిలుస్తాయన్నారు. ఆయా వసతి గృహాల్లో నివాసం ఉండే విదేశీ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా వార్డెన్లు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో వసతి గృహానికి ఒక్కో ఆచార్యుడు వార్డెన్‌గా వ్యవహారిస్తున్నట్లు వీసీ వివరించారు. విదేశీ విద్యార్థుల అవసరాలు, సమస్యలపై వారితో ఎప్పటికప్పుడు వార్డెన్ మమేకమవుతూ వారికి నిరంతరం సేవలు అందించడం జరుగు తుందన్నారు. దీంతో పాటు ఏయూ ఇంటర్నేషల్ అఫైర్స్ డీన్ కార్యాలయం దేశీ విద్యార్థుల సేవల కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. విద్యార్థులు వర్సిటీలో చేరిన నాటి నుంచి వారు ఉన్నత విద్యాను ముగించుకొని తిరిగి వెళ్లే వరకు నిరంతరాయంగా వారికి సేవలు అందిస్తుందన్నారు. డీన్ ఇంటర్నేషనల్ అఫైర్‌తో పాటు అసోసియేట్ డీన్‌లు విదేశీ విద్యార్థులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు.







గాంధీయన్ స్టడీస్ ద్వారా గాంధీతత్వంపై సర్టిఫికేట్స్ అందుకుంటూ

## ఇలాంటి మిత్రులు దొరకడం ఎంతో అదృష్టం



ఆంధ్రవిశ్వవిద్యాలంలో ఉన్నత విద్యనభ్యసించడం సంతోషంగా ఉంది. నేను వచ్చిన కొత్తలో భాష వల్ల చాలా అసౌకర్యం ఎదుర్కొన్నాను. తరువాత నా మిత్రులు నాకు ఎంతో ప్రోత్సాహం అందించారు. ఏయూలో మౌలిక సదుపాయాలు, విద్య సంవత్సర ప్రణాళిక, నాకు ఎంతగానో నచ్చాయి. వర్సిటీలో మంచి స్నేహపూర్వకవాతావరణం ఉండటం పట్ల ఆనందంగా ఉంది.

**- కృతిక డే,**
బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, బంగ్లాదేశ్

## ఏయూలో సొంతింటి వాతావరణం



ఆంధ్రవిశ్వవిద్యాలయం నాకు సొంతింటి వాతావరణాన్ని అందిస్తుంది. మా ఆచార్యులు, స్థానిక మిత్రులు , నాతోటి వసతి గృహ విద్యార్థులు ఇలా అందరు నాపై ప్రేమానురాగాలు చూపిస్తుంటే మా సొంత ఇంటిలో ఉన్నంత ఆనందంగా, ధైర్యంగా ఉంటుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించడం ద్వారా నా కృషికి, పట్టుదలకు భవిష్యత్‌లో మంచి గుర్తింపు లభిస్తుందని నేను భావిస్తున్నాను

**- సెట్ తెనిట్,** మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ,
కంబోడియా

## దూరంగా ఉన్నా... ఏయూలో ఆ బెంగ లేదు



నేను మా ఇంటి నుండి కొన్ని వేల మైళ్ళ దూరంగా ఉంటున్నా. అయినా సరే నేను ఎప్పుడు మా ఇంటి మీద కానీ, మా ఇంటి వాళ్ళ మీద కానీ బెంగ పెట్టుకోలేదు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యతో పాటు మంచి మిత్రులను వారి ప్రేమానురాగాలను సంపాదించాను. అనుభవజ్ఞులైన ఆచార్యులు ఎంతో మంది నాకు ఇక్కడ పరిచయం అయ్యారు. వారందరి మధ్య ఉంటుంటు నా భవిష్యత్‌కు బాటలు వేసుకుంటున్నాను.

**- మైక్ చుంగు,** ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, మాలవై

## ఏయూ గ్రంథాలయం బాగా నచ్చింది



ఒక విద్యార్థిగా గ్రంథాలయం ఎంత ప్రాముఖ్యమో నేను చెప్పగలను. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గ్రంథాలయం నాకు బాగా నచ్చింది. మనకి కావాల్సిన అన్ని పుస్తకాలు ఇక్కడ ఉన్నాయి. గ్రంథాలయం డిజిటలైజ్ చేయడం ద్వారా ఏ పుస్తకం ఏ వరుసలో ఉన్నదో సులభంగా చూసుకోవచ్చు. విద్యార్థులందరూ కూడా స్నేహపూర్వకంగా నడుచుకువడం ఏయూ ప్రత్యేకతగా భావిస్తాను.

**- ఇస్మాయిల్ ఆలీ,**
బీటెక్ సివిల్ ఇంజనీరింగ్, సుడాన్.

## భారత సంస్కృతి బాగా నచ్చింది



ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదువుతో పాటు మిత్రుల ద్వారా భారతీయ సంస్కృతిక సంప్రదాయాలు నేర్చుకోవడం నాకు ఎంతగానో నచ్చింది. సంస్కృతి, సాంప్రదాయాల ప్రాముఖ్యత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందని ఆంధ్ర విశ్వవిద్యాలయం నాకు నేర్పించింది. భారత్‌తో పాటు తోటి విదేశీ మిత్రులందరి సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకోవాలనే ఆసక్తి నాలో పెరిగింది.

**- జాక్తే స్పిలే,** బీటెక్ సివిల్ ఇంజనీర్,
స్వాజీలాండ్

## ఏయూకు రావడంపై ఆనంద పడ్డా



దరఖాస్తు సమయంలో నేను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రావడానికి చాలా ఆనందపడ్డాను. ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని ఎంపిక చేసుకోవడంలో ఏయూలో చదివిన పూర్వవిద్యార్థులు నాకు సహకరించారు. మా దేశంలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి మంచి ఖ్యాతి ఉంది. ఇక్కడ చదవడం మా దేశంలో అదృష్టంగా భావిస్తాం. నేను ఇక్కడ చేరిన తర్వాత మా కుటుంబ సభ్యులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

**- జార్జ్ జాన్ ఆడమ్,**
బ్యాచిలర్ ఆఫ్ ఫార్మసీ, టాన్జానియా,

## భిన్నమైన విద్యనభ్యసించే అవకాశం



ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మడగాస్కర్ లో ఉన్న విద్యా శైలికి భిన్నమైన విద్యను అభ్యసించే అవకాశం నాకు లభించింది. నేను ఆంధ్ర విశ్వవిద్యాలయం లో ఉన్నంత సేపు మంచి వాతావరణాన్ని, సొంతింటి స్వేచ్ఛను ఆశ్వాదిస్తాను. నేను ఇప్పుడే ప్రపంచం చూడడం మొదలుపెట్టా, విశ్వవిద్యాలయం లో నా ఆంగ్ల వాక్చాతుర్యాన్ని ఇంకా మెరుగుపరుచుకోవాలని భావిస్తున్నా.

**- రసోమనంజర ఎరన్ సోవా,** ఎమ్మెస్సీ కెమిస్ట్రీ,
మడగాస్కర్.

## బహుళ సంస్కృతులకు వేదిక ఏయూ



ఆంధ్ర విశ్వవిద్యాలయం అంటే కేవలం మంచి చదువుకే కాదు స్నేహపూర్వక వాతావరణానికి, సంస్కృతి, సాంప్రదాలకు వేదిక. ఇక్కడ బహుళ సంస్కృతిక వేడుకల్లో మేము కూడా పాల్గొనటం జరిగింది. ముఖ్యంగా ఈ వేడుకల్లో వస్త్రధారణ, సంప్రదాయాలకు ఇచ్చే విలువలు నాకు బాగా నచ్చాయి. ఈ వేడుకలు కనుల విందులుగా ఉంటాయి. అందుకే నాకు ఆంధ్ర విశ్వవిద్యాలయం అమితంగా నచ్చింది.

**- పాక బిడేనం,** ఎమ్మెస్సీ బయో కెమిస్ట్రీ, టొగో

## ఏయూ గురించి నా మిత్రుడి ద్వారా తెలుసుకున్నా



నేను పీజీలో చేరకముందు నా మిత్రుడు నన్ను సంప్రదించాడు. అతడిని నేను ఎక్కడైతే బాగుంటది అని అడిగినప్పుడు నాకు ఆంధ్ర విశ్వావిద్యాలయం సూచించాడు. అక్కడ అన్ని రకాలుగా ఉన్నతంగా ఉంటుందని చెప్పాడు. ఇలా ఇక్కడి చేరిన తరువాత అతను చెప్పినదానికి మించిన వాతావరణం ఉండడం నాకు ఎంతగానో నచ్చింది.. నేను కూడా వీలైనంత మందికి ఏయూలో చేరాలని సూచిస్తాను.

**- సామ్యూల్ అశమోహు,**
ఎమ్మెస్సీ మైక్రో బయాలజీ, ఘనా

# అంకుర సంస్థలకు ఆ హబ్ ఆర్థిక సహకారం

**ఏయూ న్యూస్, ఆగస్టు:** యువత స్థాపించి, నిర్వహిస్తు న్న అంకుర సంస్థలు (స్టార్టప్)లకు ఆర్థిక సహకారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించి నట్లు ఏయూ ఆ హబ్ సీఈవో రవి ఈశ్వరపు ఒక ప్రకటనలో తెలిపారు. భారత శాస్త్ర సాంకేతిక విభాగం ఏర్పాటు చేసిన నిధి పథకంలో భాగం గా యువత ఆలోచనలు ఆవిష్కరణలుగా, ఉత్పత్తులుగా మార్చడానికి అవసరమైన మూలధనం పెట్టుబడిని అందిస్తామని పేర్కొన్నారు. పథకంలో భాగంగా కనిష్టంగా రూ.2 లక్షలు. గరిష్టంగా రూ.10 లక్షలు అందిస్తామని తెలి పారు. టెక్నాలజీ, సైన్స్ ఆధారంగా పనిచేసే అం కుర సంస్థలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశాను. సాంకేతికత ఆధారిత ఆవిష్కరణలకు ఫొటోటైప్ ఉత్పత్తిని 12 నెలల్లో తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు. దీనికి ఐవోటీ అనుసం ధానం తప్పనిసరి అన్నారు. పూర్తి వివరాలకు ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలోని ఆ హబ్లో నెలకొల్పిన ఏయూ నిధి ఐటీబీఐ కేంద్రంలో సంప్రదించాలని సూచించారు.

## గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని

## తెలుగు భాషా వారోత్సవాలు

**ఏయూ న్యూస్, ఆగస్టు:** తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్ర విశ్వకళాపరిషత్, తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి తెలుగు భాషా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్ర అప్పా రావు తెలిపారు. ఆగస్టు 29న కళాప్రపూర్ణ గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని 23 నుంచి 29 వరకు రోజూ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయన్నారు. దీనిలో భాగంగా నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థులను భాగస్వాములను చేస్తూ వివిధ మేధో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. 23న వ్యాసరచన పోటీలు, 24న వక్తృత్వ పోటీలు, 25న పద్యపఠనం, 26న తెలుగు భాషా సాహిత్యాలపై క్విజ్, 27న నిష్ణాతులైన భాషా సాహిత్యవేత్తలతో చర్చా గోష్టి, 28న గిడుగు రామ మూర్తి రచనలపై ఉపన్యాసాలు, 29న ముగింపు వేడుకలు జరుగుతాయన్నారు. ముగింపు వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహారావు, విశిష్ట అతిథులుగా ఆచార్య వెలమల సిమ్మన్న, ఆచార్య జి. యోహాన్ బాబు, ఆత్మీయ అతిథులుగా డాక్టర్ డి.వి సూర్యారావు, పరవస్తు ఫణిశయనసూరి హాజరవుతారని తెలిపారు. తెలుగు విభాగం ఆచార్యులు, విద్యార్థుల ఆధ్వర్యంలో వారోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ చురుగ్గా జరుగుతున్నట్లు వివరించారు.

### భాషా తపస్వి గిడుగు పుస్తక ఆవిష్కణ..




పూర్వ ఆచార్యుడు వెలమల సిమ్మన్న రచించిన బాషా తపస్వి గిడుగు పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. తెలుగు భాషా దినోత్సవం, గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షుడు, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షుడు పి.విజయబాబు ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఈ పుస్తకాన్న అతిథులు ఆవిష్కరించనున్నారు. తెలుగు భాషాభివృద్ధికి, తెలుగు వికాషానికి కళాప్రపూర్ణ, బాషా తపస్వి చేసిన కృషి నేటి తరానికి అందించాలనే లక్ష్యంతో ఈ పుస్తకాన్ని రాసినట్లు ఆచార్య సిమ్మన్న తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పుస్తకాన్ని చదవాలన్నారు.

# సంస్థ ప్రగతిలో హెచ్ఆర్ పాత్ర కీలకం





**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్ర యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ పీటర్ డెక్కర్ స్మార్ట్ సెమినార్ హాల్లో 'ట్రేడ్ యూనియన్- ఇండస్ట్రియల్ రిలేషన్స్' అనే అంశంపై ఇటీవల గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్కు చెందిన ఏఐటీయూసీ (ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కౌన్సిల్) నేషనల్ వైస్ ప్రెసిడెంట్, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వర్కర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డి.అదినారాయణ హాజరై హెచ్ఆర్ మేనేజర్గా విధి నిర్వహణలో ఉద్యోగులు ఎదుర్కొనే వివిద అంశాలను, ఉద్యోగుల పట్ల ఉద్యోగ సంఘాల పట్ల యాజమాన్యానికి , కార్మిక సంఘాలకు మధ్య సత్సంబంధాలకు ఏ రకమైనటువంటి పద్ధతిలో అనుసరించి సంస్థ ప్రగతికి తోడ్పడాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. ఆర్గనైజేషన్ అభివృద్ధికి, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడానికి ఒకపక్క మానవతా దృక్పథంతో మరొకపక్క రాజ్యాంగ విలువలతో కూడినటువంటి కార్మిక చట్టాలను అమలను గౌరవిస్తూ హెచ్ఆర్లు పనిచేయాల్సివుంటుందన్నారు. కామర్స్ విభాగాధిపతి ఆచార్య జాలాదిరవి డాక్టర్ బి సుబ్బయ్య , వై.ఆర్. రెడ్డిలతో పాటు రిసోర్స్ పర్సన్ డి.ఆదినారాయణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఆర్ఎం, ఎంబీఏ హెచ్ఆర్ విద్యార్థులు పాల్గొనారు.

# ఏయూతో వెస్ట్ బెంగాల్ సైనిక శాఖ అవగాహన ఒప్పందం




సైనికులకు పలుకోర్సుల్లో డిగ్రీలను ప్రధానం చేయనున్న ఏయూ

ఏయూ సేవల పట్ల హర్షం వ్యక్తం చేసిన వెస్ట్ బెంగాల్ రాజ్య సైనిక్ బోర్డ్ డైరెక్టర్ బ్రిగ్రేడియర్ పార్థో ప్రతిమ్ బారిక్

**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వ విద్యాలయం తో పశ్చిమబెంగాల్ సైనిక సంక్షేమ శాఖ అవగాహన ఎంఓయూ చేసుకుంది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, పశ్చిమబెంగాల్ రాజ్య సైనిక్ బోర్డ్ డైరెక్టర్ బ్రిగేడియర్ పార్థో ప్రతిమ్ బారిక్లు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఎంఓయూలో భాగంగా రక్షణ రంగాల ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు, దేశ రక్షణలో దివ్యాంగులైన సైనికులకు బి.ఏ ఫైన్ఆర్ట్స్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ కోర్సుల్లో సర్టిఫికేట్లు ప్రధానం చేసే విధంగా అవగాహన ఒప్పందం చేసుకున్నారు. రక్షణ రంగాల ఉద్యోగుల భార్యల సంక్షేమ సంఘం నిర్వహించే శిక్షణ కేంద్రాలలో తర్ఫీదు పొందిన, ప్రధాన మంత్రి కౌశల్ యోజనలో శిక్షణ పొందిన వారికి వారి విద్యార్హతలు, నైపుణ్యాలను పరీక్షించి మూడు సంవత్సరాల, ఐదు సంవత్సరాల డిగ్రీలను ప్రధానం చేస్తారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్ రాజ్య సైనిక్ బోర్డ్ డైరెక్టర్ బ్రిగేడియర్ పార్థో ప్రతిమ్ బారిక్ మాట్లాడుతూ సైనికోద్యోగులకు ఉన్నత విద్యను అందించే విధంగా ఏయూ చేస్తున్న కృషిని అభినందించారు. ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న సైనికుల సేవలు అందించేందుకు ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందులో కోసం ఐదేళ్ల క్రితమే వర్సిటీలో డిఫెన్స్ అకాడమీని ఏర్పాటు చేసినట్లు బ్రిగేడియర్ పార్థో ప్రతిమ్ బారిక్కు వివరించారు. ఏటా వందలాది మంది సైనికులు ఈ సేవలు వినియోగించుకుంటు న్నారన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఆంధ్రవిశ్వ విద్యాల యం సేవలను దేశం లోని అన్ని సైనిక బోర్డులు వినియోగించుకో వచ్చన్నారు. అనంతరం బ్రిగేడియర్ పార్థో ప్రతిమ్ బారిక్ను వీసీ, రిజిస్ట్రార్లు సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, పరీక్షల విభాగం డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, జిల్లా సైనిక్ బోర్డ్ ఉపాధ్యక్షుడు కల్నల్ ఎస్.ఎం బాషా, ఇంచార్జి జెసిఓ, పిఆర్సి సుబేదార్ మేజర్ బాజి షేక్, ఏయూ ఎస్డిఇఎస్ అడ్జంక్ట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూలో ఇండస్ట్రీ 4.ఓ సెంటర్కు చర్యలు




**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇండస్ట్రీ 4.ఓ కేంద్రం త్వరలో ఏర్పాటు కానుంది. భారత ప్రభుత్వ భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖకు అనుబంధంగా పనిచేసే సమ్రత్ ఉద్యోగ్ టెక్నాలజీ ఫోరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సదాశివ్ పాధ, ఆపరేషన్స్ విభాగాధిపతి రాజేష్ పహాడిలు ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని ఇటీవల సందర్శించారు. ఏయూలో ఇండస్ట్రీ 4.ఓ కేంద్రం ఏర్పాటుకు అనువైన ప్రాంతం, భవనాలను పరిశీలించారు. పలు స్టార్టప్ సంస్థల పనితీరు పరిశీలించి, నిర్వాహకులతో మాట్లాడారు. పాలక మండలి సమావేశ మందిరంలో ఫోరం ప్రతినిధులు ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. త్వరలో కేంద్ర మంత్రిత్వశాఖ అనుమతితో ఏయూ లో సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఏయూ ఐపీఆర్ ఛైర్ ప్రొఫెసర్ హనుమంతు పురుషోత్తం ఏయూలో రూ.3 కోట్లతో ఇండస్ట్రీ 4.ఓ ఏర్పాటుకు అవసర మైన ప్రాజెక్ట్ రిపోర్ట్ ను రూపొందించారు.



# ఈ వారం డాక్టరేట్లు

## ఈసీఈలో కొండలుకు డాక్టరేట్




**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి బి.కొండలుకు డాక్టరేట్ లభించింది. ఆచార్య ఎస్ అరుణ్ పర్యవేక్షణలో ఏ యూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా "డిజైన్ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ ప్లానర్ అండ్ కన్ఫార్మల్ యాంటెన్నాస్ ఫర్ వైడ్ బ్యాండ్, అల్ట్రావైడ్ బ్యాండ్ అండ్ సూపర్ వైడ్ బ్యాండ్ అప్లికేషన్స్" అనే అంశం పై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా కొండలు వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్య ఎస్ అరుణ్ వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు కొండలుకు అభినందనలు తెలియజేశారు.

## సీఎస్ఈలో అరవింద్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి అరవింద్ పాపసాని కు డాక్టరేట్ లభించింది. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి, ఆచార్య జి.పి. సారధివర్మ ల పర్యవేక్షణలో ఏ యూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా "ఫెయిల్యూర్ అండ్ కెపాసిటీ అవేర్ ఆప్టిమల్ కంట్రోలర్ ప్లేస్మెంట్ ఇన్ సాఫ్ట్వేర్ డిఫైన్డ్ నెట్వర్క్" అనే అంశం పై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి చేతుల మీదగా అరవింద్ వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్య జి.పి. సారధివర్మ ,ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు అరవింద్ కు అభినందనలు తెలియజేశారు.

## బోటనీలో విద్యుల్లతకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్ర విశ్వవిద్యాలయం బోటనీ విభాగ పరిశోధక విద్యార్థిని ఎం.విద్యుల్లతకు డాక్టరేట్ లభించింది. స్టడీస్ ఆన్ బార్క్డ్ ఎథనోమెడిసిన్ అండ్ ఫైథోకెమికల్ స్క్రీనింగ్, బయోలాజికల్ యాక్టీవిటీ అండ్ జీసీ-ఎంఎస్ కెమికల్ ప్రొఫైలింగ్ ఆఫ్ సెలెక్టడ్ ఫైకస్ ఫీసెస్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్రవిశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి చేతుల మీదగా విద్యుల్లత వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా గైడ్ ఆచార్య ఎస్.బి.పడాల్‌తో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, విభాగ ఆచార్యులు, పరిశోధకులు విద్యుల్లతకు అభినందనలు తెలియజేశారు.

# మానసిక ప్రశాంతతతో శారీరక ఆరోగ్యం

## ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్




**ఏయూ న్యూస్, ఆగస్టు:** మానసిక ఆరోగ్యం కలిగి ఉండటం ద్వారా శారీరక ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం సాధ్యపడుతుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం ఏయూ సైకాలజీ విభాగంలో నిర్వహించిన 'అడ్వాన్సెస్ ఇన్ కాగ్నిటివ్ సైన్సెస్ బెటర్ ఫ్యూచర్ ఫర్ ఏజింగ్ అండ్ న్యూరో డైవర్స్ పీపుల్ ' అంశంపై జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య కృష్ణమోహన్ మాట్లాడుతూ నేటి సమాజంలో మానవ సంబంధాలలో మార్పులు చోటుచేసుకుంటున్నాయన్నారు. సంతోషంగా జీవించడం అలవాటు చేసుకోవాలన్నారు. విదేశాలలో వృద్దులు సైతం ఎవరిపైనా ఆధారపడకుండా స్వంతంగా పనిచేయడం స్ఫూర్తిని కలిగిస్తుందన్నారు. సమ వయస్కుల నుంచి వస్తున్న ఒత్తిడి యువతలో ఆత్మహత్యలను ప్రేరేపిస్తోందన్నారు. సహనంతో సమాధానం ఇవ్వడం అలవరచుకోవాలని సూచించారు. ప్రతీ పాఠశాలలో సైకాలజీ కౌన్సెలర్‌లను కలిగి ఉండాలన్నారు. బాల్యం, పెరిగిన విధానం, విలువల వ్యవస్థ, సామర్థ్యాలు, జ్ఞాపకశక్తి, సాఫ్ట్‌స్కిల్స్ వంటివి వ్యక్తి ప్రగతిని ఎంతగానో ప్రభావితం చేస్తాయన్నారు. మానవ ప్రవర్తనను తెలుసుకోవడం ఎంతో సంక్లిష్టమైన అంశమన్నారు. కెనడాలోని ఆరెంజ్ న్యూరోసైన్సెస్ సంస్థ సిఈఓ డాక్టర్ వినయ్ సింఘ్ మాట్లాడుతూ మానవ మస్థిష్కంలో ఏమి జరుగుతుందో తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు. సంయుక్తంగా పరిశోధనలు జరపాలని ఆహ్వానించారు. వయోభారాన్ని తగ్గించడం సాధ్యపడుతుందన్నారు. మానసిక ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె.వి రామి రెడ్డి మాట్లాడుతూ నిత్యం తమ ఆసుపత్రికి పదుల సంఖ్యలో చిన్నారులు వివిధ మానసిక సమస్యలతో రావడం జరుగుతోందన్నారు. వీరికి అవసరమైన చికిత్సలను అందిస్తున్న విధానం వివరించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ సమస్యలకు మూలాలను అణ్వేషించడం ఎంతో అవసం ˊమన్నారు. అధునాతన పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించడానికి ఇటువంటి సదస్సులు ఉపయుక్తం గా నిలుస్తాయన్నారు. విభాగాధిపతి ఆచార్య ఎం.వి.ఆర్ రాజు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో వృద్ధులు 14 శాతం ఉన్నారని, 2030 నాటికి వీరి జనాభా 30 శాతానికి పెరుగుతుందన్నారు. ప్రస్తుతం భారతీయుల జీవన కాలం 67సంవత్సరాలు మాత్రమేనని, ఇది మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. శిక్షణ పొందిన సైకాలజీ నిపుణుల అవసరం భవిష్యత్తులో మరింత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాధాకృష్ణ తదితరులు ప్రసంగించారు. అనంతరం అతిధులను సత్కరించారు. కార్యక్రమంలో విభాగ విద్యార్థులు, పరిశోధకులు, సైకాలజీ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూలో ఆంగ్ల పుస్తకావిష్కరణ



**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆంగ్ల విభాగం అధ్యాపకులు డాక్టర్ ఎన్. రవి విన్సెంట్ రచించిన క్లీనింగ్స్ ఆఫ్ గేజింగ్ పుస్తకాన్ని వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి ఇటీవల తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్య క్రమంలో ఆంగ్ల విభాగం ఆచార్యులు డాక్టర్ ఎన్. సాల్మన్ బెన్నీ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ పుస్తకంలో ప్రజాస్వామ్య ఉల్లంఘన, జీవితంలో, సమాజంలోని రుగ్మతలు, సమస్యాత్మక వ్యాధులు, మూఢ నమ్మకాలు, పోలికలు-వైరుధ్యాలు, ఆశతో కూడిన దుర్భర జీవితాలు, ఆశాంతి, జింగోయిజం వంటి విభిన్న ఇతివృత్తాలను డాక్టర్ ఎన్. రవి విన్సెంట్ ఉద్వేగభరితంగా వివరించారు. యుద్ధ ప్రభావం, మానవ జీవితంలో వివిధ రూపాల్లో బాధలు, ప్రేమ కోసం వాంఛ, ప్రపంచంలోని అసమానతలు వంటి అనేక సమస్యలు ఈ పుస్తకంలో రచయిత చర్చించారు.

# ఆచార్య సీఆర్ రావుకు ఏయూ నివాళి

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రతీసారి ఆయన తప్పనిసరిగా ఆంధ్రవిశ్వవిద్యాల యాన్ని సందర్శించేవారు. ఏయూపై అమితమైన అభిమాన్ని చూపించే సీఆర్ రావు అవకాశం లభించిన ప్రతిసారి ఇక్కడి విద్యార్థులతో ముచ్చటించేవారు, ఏ యూలో ఏ సదస్సుకు, సెమినార్‌కు ఆహ్వానించినా తప్పనిసరిగా హాజరయ్యేవారు. తన విజ్ఞానం ద్వారా దేశానికి గుర్తింపు తేవడంతో పాటు గర్వకారణంగా నిలిచిన సీఆర్ రావుకు యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆచార్యులు చూచిస్తున్నారు. విశాఖలోని సిరిపురం కూడలి నుంచి ఏయూకు వెళ్లే మార్గాన్ని ఆచార్య సీఆర్ రావు మార్గంగా జీవీఎంసీ ప్రకటించడం ఆయన వర్సిటీ ద్వారా దేశానికి అందించిన సేవలకు నిదర్శనమని వెల్లడిస్తున్నారు.

## స్టాటిస్టిక్స్‌లో నోబెల్ అంతటి గౌరవం

సీఆర్ రావుకు 75 ఏళ్ల కిందట గణాంక రంగంలో విప్ల వాత్మకమైన ఆలోచనలకు నాంది పలికారు. అందుకు గాను ఆ రంగంలో నోబెల్ బహుమతికి సమానమైన ఇంటర్నేషనల్ ప్రైజ్ ఆఫ్ స్టాటిస్టిక్స్-2023 అవార్డును అందుకున్నారు. 102 ఏళ్ల వయసులో ఈ ఏడాదే ఆయన ఈ పుర స్కారాన్ని అందుకోవడం గమనర్హం. 1945లో కలకత్తా మ్యాథమెటికల్ సొసైటీలో ప్రచురితమైన సీఆర్ రావు పరిశో ధన పత్రానికి ఈ అవార్డు దక్కింది. ఆయన చేసిన కృషి..ఇప్పటికీ సైన్స్‌లో తీవ్ర ప్రభావాన్ని చూపుతొందని ఇంటర్నేషనల్ ప్రైజ్ ఇన్ స్టాటిస్టిక్ ఫౌండేషన్ వెల్లడించడం ఆయని చేసిన ఆవిష్కరణలకు నిదర్శనం. ఆయని కృషి ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా అనేక ఆవిష్కరణలకు మార్గం లభించిందని పలువురు ప్రఖ్యాత శాస్త్రవేత్తలు వెల్లడించడం సీఆర్ ఆవిష్కరణలకు నిదర్శనంగా నిలిచాయి.








# ఏయూలో పరిశోధనలకు ఉపయుక్తంగా

# అద్భుత నిర్మాణాలు



**అవిశ్రాంతంగా పనిచేస్తున్న ఇంజనీరింగ్ సిబ్బంది**

**నిర్దేశిత సమయంలో నిర్మాణాలు పూర్తిచేస్తున్నారు**

**ఆధునిక టెక్నాలజీ, డిజైనింగ్‌తో భవనాల నిర్మాణం**

**విశ్వవిద్యాలయం పరిశోధనలకు నిలయం. పరిశోధనలు జరగాలంటే మౌళిక వసతులు అవసరం. పరిశోధనలు జరిపి మానవ వనరులను తీర్చిదిద్దే ఉన్నత విద్యాకేంద్రం ఆంధ్రవిశ్వవిద్యాలయం. దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా నిలుస్తూ, రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు దిక్సూచిగా ఉంటున్న ఆంధ్రవిశ్వవిద్యాలయం గత నాలుగు సంవత్సరాలుగా అద్వితీయమైన ప్రగతిని సాధిస్తోంది. దశాబ్దానికి చేరువవుతున్న ఏయూ మరో దశాబ్దానికి అవసరమైన శాస్త్రీయ పరిశోధన వనరులను సమకూర్చు కుంటోంది. దీనిలో భాగంగా విశ్వవిద్యాలయం నలుమూలలా ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తోంది. ప్రతీ ప్రాజెక్టు ఒక ప్రత్యేకతను, విశిష్టతను సంతరించుకునే విధంగా ఏయూ పాలకులు వీటిని రూపకల్పన చేసారు. ఇటీవల పలు ప్రాజెక్టులను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన రెడ్డి స్వయంగా ప్రారంభించి, ఏయూ సాధిస్తున్న ప్రగతిని ప్రత్యక్షంగా వీక్షించి, అభినందించారు. ఈ ప్రాజెక్టుల రూపకల్పన నుంచి, పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షించి, పరిశీలించి, కార్యరూపంలో చూపడంలో శ్రమించిన ఏయూ ఇంజనీరింగ్ సిబ్బంది సేవలు నిరుపమానం. విశ్వవిద్యాలయంలో తమ బాధ్యతను త్రికరణశుద్ధిగా నిర్వర్తిస్తూ, భవిష్యత్ తరాలకు అవసరమైన సమున్నత వనరులను ఏర్పాటుచేసే ప్రక్రియలో తాము భాగస్వాములు కావడం పట్ల ఏయూ ఇంజనీరింగ్ సిబ్బంది సైతం ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.**

**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతిగా నాలుగు సంవత్సరాల క్రితం పదవీ బాధ్యతలు చేపట్టిన ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఎంతో దార్శినికంగా పనిచేస్తున్నారు. ఏయూను మరో వందేళ్లు నడిపించే చోదక శక్తిగి కలిగి ఉండే ప్రాజెక్టులను ఆయన రూపకల్పన చేసారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించిన విధంగా దేశం ఐదు ట్రిలియన్ ఎకానమీని సాధించాలంటే యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి. దీనిని కార్యరూపంలో చూపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అందించిన సంపూర్ణ సహకారంతో యువత ఆలోచనలకు వేదికగా నిలచే స్టార్టప్,ఇంక్యుబేషన్ సెంటర్ ఆ హబ్, ఫార్మ రంగాలకు ఉపయుక్తంగా నిలచే పరిశోధనలు, విస్తరిస్తున్న ఆహార పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతను మలిచే ఫుట్ టెక్నాలజీ ల్యాబ్, ప్రపంచ స్థాయిలో యువతను నాయకత్వంతో తీర్చిదిద్దే ఐఐఎం విశాఖపట్నంతో సంయుక్తంగా నిర్వహించే అంతర్జాతీయ ఎంబిఏ ప్రాజెక్టులను ఏర్పాటు చేసింది. దీనితో పాటు పెరుగుతున్న కంప్యూటర్ సైన్స్ విభాగానికి ఉపయుక్తంగా అధునాత భవనం అల్గారిథం నిర్మించారు. ఈ నాలుగు భవనాలు విశ్వవిద్యాలయానికి ఎంతో ప్రత్యేకతను ఆపాదించిపెడుతున్నాయి.

## సరికొత్తగా....

విశ్వవిద్యాలయం, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా భవనాల నిర్మాణం అనాదిగా జరుగుతోంది. కాస్త భిన్నంగా వర్తమాన అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ఏయూలో భవనాల నిర్మాణం జరుపుతున్నారు. దీనికోసం ప్రత్యేకంగా ఆర్కిటెక్‌తో ముందుగా డిజైనింగ్ చేయిస్తున్నారు. భవనం నిర్మించే ఆలోచన వచ్చిన వెంటనే అవసరత అనుగుణంగా దానికి ప్రముఖ ఆర్కిటెక్ భీమేష్ తనదైన శైలిలో డిజైనింగ్ చేసి ఇస్తున్నారు. గ్రీన్ టెక్నాలజీ సూత్రాలను దీనిలో ప్రాధాన్యత ఇస్తూ, గాలి, వెళుతురు ధారాళంగా వచ్చే విధంగా విద్యార్థులకు అత్యంత అనుకూలంగా ఉండే విధంగా భనవాల నిర్మాణం జరుగుతోంది. నూతనంగా నిర్మిస్తున్న భవనాలు దాదాపుగా నాలుగైదు అంతస్థులను కలిగి ఉంటున్నాయి. వీటికి అనుగుణంగా లిఫ్టల సదుపాయం సైతం కల్పించడం జరుగుతోంది. గతంలో నిర్మించిన భవనాలను లిఫ్టలు సదుపాయం లేదు. దివ్యాంగ విద్యార్థులు సైతం సులభంగా తరగతులకు వెళ్లే విధంగా అన్నివర్గాలను దృష్టిలో ఉంచుకుని వీటి డిజైనింగ్, ప్లానింగ్ జరుగుతోంది.

## అవరోధాలను అధిగమించి....

నూతన ప్రాజెక్టులు ప్రారంభించిన కొద్ది నెలలకే కోవిడ్ మహమ్మారి వచ్చింది. అయినప్పటికీ వెనుకంజ వేయకుండా నిర్ధారిత ప్రాజెక్టులను పూర్తిచేసే విధంగా ఏయూ ఇంజీనీర్లు సమన్వయం చేసుకుంటూ పనిచేసారు. ఏయూలో పనిచేస్తున్న ఏఈ, డిఈ, ఈఈలు ఒక్కో భవనం పర్యవేక్షణ బాధ్యతలు చూసారు. ఏక కాలంలో పదుల సంఖ్యలో భనవాలను నిర్మించడం దీనితోనే సాధ్యపడింది. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకోసం అపార్ట్‌మెంట్ తరహా హాస్టల్‌ని అధునాత వసతులతో శివాజిపాలెంలో నిర్మించారు. అదే సమయంలో దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రతీ హాస్టల్‌ను పూర్తిస్థాయిలో

తరువాయి 7 లో



## సవాలుగా స్వీకరించారు....





అధికారులు ఆలోచనలను స్వీకరిస్తూ ప్రతీ పనిని ఒక సవాలుగా ఇంజనీరింగ్ సిబ్బంది స్వీకరించారు. పనిని ఆస్వాదిస్తూ, ఆనందిస్తూ వీరు తమ విధులను నిర్వర్తించడంతో ఎంతో సుందర భనవాలు నేడు అందుబాటులోకి వచ్చాయి. ఏయూ ఆర్ట్స్ కళాశాల పక్కనే ఉన్న స్టూడెంట్స్ హెూం దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉండేది. దీనిని తొలగించి నూతన భవనం నిర్మించడానికి దాదాపు రూ 2.5 కోట్లు ఖర్చవుతుందని ఐఐఎం విశాఖపట్నం అంచనా వేసింది. దీనికి ఒక సవాలుగా స్వీకరించి ఏయూ ఇంజనీరింగ్ వర్క్స్ డీన్ ఆచార్య వజీర్ మహ్మద్ అందించిన సూచనలు స్వీకరించి ప్రత్యేకంగా గ్రౌటింగ్ ప్రక్రియను జరిపి పునాదుల నుంచి భవనం పటిష్టతను పెంచే పనిని చేసారు. కేవలం రూ 32 లక్షలు ఖర్చుచేసి ఈ భవనాన్ని కొత్తదానిలా తీర్చిదిద్ది, భనవ పటిష్టతను మరో మూడు దశాబ్దాల వరకు నిలచి ఉండే విధంగా చేసారు. ఇదే స్థాయిలో ఉన్న మరొక హాస్టల్ భవనం శాతవాహపై ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. వెంటనే కార్యోన్ముఖులైన యూనివర్సిటీ ఇంజనీర్ ఆర్.శంకర రావు బృందం ఎంతో శ్రమకోర్చి ఈ భవనానికి పూర్వవైభవాన్ని, పటిష్టతను సంతరించడంలో సఫలీకృతం అయ్యాదు. దాదాపు రూ 30 కోట్లు వ్యయంతో నిర్మించాల్సిన నూతన హాస్టల్ అవసరం లేకుండా ప్రస్తుతం ఉన్న శాతవాహన హాస్టల్‌ని పూర్తిస్థాయిలో ఆధునీకరించారు. భవన పిల్లర్ల నుంచి పైకప్పు వరకు అవసరమైన అన్ని మరమ్మత్తులను తక్కువ ఖర్చుతో పూర్తిచేసి తమ సత్తాను చాటారు.

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com








6వ పేజీ తరువాయి

## అంతర్జాతీయ ప్రమాణాలతో పటిష్ట నిర్మాణాలు

ఆధునీకరించే పనులను సైతం నిర్వహించారు. ప్రతీ హాస్టల్‌లో టాయిలెట్స్ బ్లాక్‌కి పూర్తిస్థాయిలో మార్పు చేసి కార్పొరేట్ స్థాయిలో వీటిని మలిచారు. విద్యార్థినుల హాస్టల్స్‌కు మరింత శ్రద్ధ వహిస్తూ వారి అవసరాలకు అనుగుణంగా వీటిని మరమ్మత్తులు చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు. కోవిడ్ సమయంలో విద్యార్థులు హాస్టల్స్‌లో లేకపోవడంతో ఆ సమయాన్ని మరమ్మత్తులు పూర్తిచేయడానికి వినియోగించి, సకాలంలో పూర్తిచేసి విద్యార్థులకు ఉపయుక్తంగా అందించారు. దీనివెనుక ఎంతో పటిష్ట ప్రణాళిక, సిబ్బంది నిబద్ధత, పనితనం ఉన్నాయి.

### నిధులు ఆదా.... అధికారుల ప్రశంసలు...

ఏయూలో చేపట్టే ప్రతీ భవనానికి ముందుగా టెండర్లు పిలుస్తారు. ఎస్ఎస్ఆర్ ధర కంటే దాదాపు 10 నుంచి 18 శాతం తక్కువగా టెండర్లు స్వీకరిస్తూ అత్యుత్తమ ప్రమాణాలతో భవనాల నిర్మాణం చేయడం జరుగుతోంది. దీని ఫలితంగా ఏయూకు కోట్లాది రూపాయలు ఆదా అవుతోంది. ఏయూ భవనాలను ప్రత్యక్షంగా పరిశీలించిన ఉన్నత విద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామల రావు పనుల నాణ్యత, నిర్మాణశైలిని అభినందించారు. ఇతర శాఖల కంటే ఏయూలో తక్కువ ఖర్చుతో భవనాలను నిర్మించడం పట్ల అధికారులను సైతం అభినందించారు.


### రహదారులకు కొత్తరూపు...

విశ్వవిద్యాలయంలో దశాబ్దాల క్రితం నిర్మించిన రహదారులు సైతం దెబ్బతిన్నాయి. వీటిని దశలవారీగా మరమ్మత్తులు చేపట్టడంతో పాటు, కొన్ని ప్రాంతాలలో నూతన రహదారులను సైతం నిర్మించారు. వీటన్నింటినీ ఏయూ ఇంజనీరింగ్ సిబ్బందే స్వయంగా పర్యవేక్షించారు. ప్రస్తుతం వర్సిటీలో ప్రతీ రహదారి కొత్తవాటిలా మెరుస్తూ దర్శనమిస్తున్నాయి.






### ప్రపంచ అగ్రగామి యూనివర్సిటీలలో ఏయూ



ప్రపంచ అగ్రగామి యూనివర్సిటీలలో ఏయూను నిలపడానికి ఏయూ ఉన్నత అధికారులు గతంలో లేని విధంగా భారీ ఎత్తున మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నారు. కలుపు మొ క్కలతో ఉండే ప్రాంతాలను క్రీడా మైధానాలు, అహ్లాదపరిచే ఉద్యానవనాలుగా తీర్చిదిద్దారు. నాలుగు దశాబ్దాల తర్వాత కూడా ఔరా అనిపించే ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో పటిష్ట భవనాలు నిర్మిస్తూ భవిష్యత్ తరాలకు ఉపయోగపంగా వీటిని తీర్చిదిద్దుతున్నారు. దీనిలో భాగస్వాములు అయినందుకు సంతోషంగా ఉంది.

– **బి.వెంకట రమణ,** అసిస్టెంట్ ఇంజనీర్


### అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది...



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గత నాలుగు సంవత్సరాల్లో జరిగిన మౌలిక వసతుల అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది, బోధన, పరిశోధనకు ఉపయుక్తంగా నిలిచే భవనాలను ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈ ప్రక్రియలో మేమంతా భాగం కావడం సంతోషాన్ని ఇస్తోంది.

– **డి.రాజశేఖర్‌రాజు,** డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

### అధికారుల ప్రత్యేక శ్రద్ధతో సాధ్యపడింది....



ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు గత నాలుగు సంవత్సరాలుగా ఎంతో శ్రమపడి మౌలిక వసతుల అభివృద్ధికి పనిచేసు న్నారు. ఉన్నత అధికారులు దూర దృష్టితో తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఉపయుక్తంగా నిలుస్తాయి. ఈ కార్యక్రమం లో నేను సైతం భాగం కావడం ఎంతో సంతృప్తిని కలిగిస్తోంది.

– **ఏ.వీరస్వామి,** డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

### పరిపూర్ణ స్వేచ్ఛను అందించారు....



అధికారులు ప్రాజెక్టుల నిర్వహణలో ఇంజనీరింగ్ సిబ్బందికి పూర్తి స్వేచ్ఛను అందించారు. మాపై సంపూర్ణ నమ్మకంతో బాధ్యతలను అప్పగించారు. అధికారులు ఆలోచనలకు అనుగుణంగా ప్రాజెక్టులకు ఉపయుక్తంగా నిలచే పటిష్ట నిర్మాణాలు పూర్తిచేయడం సాధ్యపడింది.

– **ఆర్.శంకర రావు,** యూనివర్సిటీ ఇంజనీర్

### నాణ్యతలో రాజీలేదు....



విశ్వవిద్యాలయంలో చేపట్టే ప్రతీ ప్రాజెక్ట్ ఎంతో నాణ్యతతో చేపడుతున్నాము. నాణ్యతలో రాజీ లేకుండా, గ్రీన్ టెక్నాలజీ కాన్సెప్ట్‌ని అమలు చేస్తున్నాము. ఆర్కిటెక్చర్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతో భవనాలు ఎంతో ఆకర్షణీయంగా నిర్మించడం సాధ్యపడుతోంది. పాత భవనా లను సైతం ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మార్పులు చేస్తున్నాము. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసాము.

– **ఆచార్య వజీర్ మహ్మద్,** డీన్ ఇంజనీరింగ్ వర్క్స్

### కొత్తదనం వచ్చింది...



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జరిగిన అభివృద్ధిని చూస్తుంటే వర్సిటీకి ఒక కొత్తదనం వచ్చింది అనే భావన కలుగుతోంది. గత నాలుగేళ్లలో అధికారులు ఎంతగానో అభివృద్ధి చేశారు. హాస్టల్‌లో జరిగిన అభివృద్ధి పట్ల విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా రోడ్లు నిర్మించడం పట్ల నగర ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– **డి రవిశంకర్,** అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

ఏయూ లుక్స్

August 20-26, 2023, AU Looks

## సెప్టెంబర్ 9న ఏయూ స్నాతకోత్సవం



**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్ర విశ్వవిద్యాలయం 87,88,89 , 90వ సంయుక్త స్నాతకోత్సవాలను సెప్టెంబర్ 9వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్ తెలిపారు. ఏయూ కట్టమంచి రామలింగారెడ్డి ఉత్సవ రంగం (స్నాతకోత్సవం మందిరం)లో 9వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుంచి స్నాతకోత్సవం జరుగుతుందన్నారు. స్నాతకోత్సవంలో పాల్గొనే వారు మధ్యాహ్నం 1.30 గంటలలోపు తమకు కేటాయించిన సీట్లలో ఆసీనులు కావాలని రిజిస్ట్రార్ సూచించారు.

## ఏయూతో అమృత సంస్థ ఎంఓయూ



**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో అమృత సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఇటీవల ఒప్పంద పత్రాలపై ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్ అమృత సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ఏ.ఇందుమణిలు సంతకాలు చేశారు. అవగాహన ఒప్పందంలో భాగంగా ఏయూ సూచించిన విధంగా ఏడాది కాలవ్యవధితో పిజి డిప్లమా ఇన్ యోగా, ఆరు నెలల కాలవ్యవధితో డిప్లమా ఇన్ యోగా కోర్సులను అమృత సంస్థ నిర్వహిస్తుంది. కార్యక్రమంలో యోగా కేంద్రం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భాను కుమార్, విభాగాధిపతి డాక్టర్ కె.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఏయూలో 'ఇండియా ఆన్ ద మూన్'

### 400 అడుగుల జాతీయ జెండాతో ఎన్‌సీసీ విద్యార్థుల ప్రదర్శన

### ప్రారంభించిన ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి




**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో 'ఇండియా ఆన్ ద మూన్' పేరిట నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ ర్యాలీ అట్టహాసంగా జరిగింది. ఇటీవల మూన్‌పై చంద్రయాన్-3 అడుగుపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని 400 అడుగుల జాతీయ జెండా ర్యాలీని ఇంజినీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆవరణం లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా మూన్ మిషన్ విజయవంతం కావడంతో ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ఎమ్మెస్సీ చదివిన పూర్వవిద్యార్థి ఈ మిషన్‌కు ప్రాతినిధ్య వహించడం ఏయూకు గర్వకారణం అన్నారు. ఇదే స్ఫూర్తితో ఏయూతో పాటు దేశ యువత ఆకాశమే హద్దుగా రాణించాలని పిలుపునిచ్చారు. విశ్వగురువుగా భారతదేశాన్ని నిలపాలని ఆకాంక్షిస్తున్న దేశ ప్రధాని నరేంద్రమోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిల ఆకాంక్షకు అనుగుణంగా యువత లక్ష్యాలను ఏర్పరచుకొని అద్భుతాలు సృష్టించాలన్నారు. అనంతరం ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఏయూ హెలీప్యాడ్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శశిభూషణ్‌రావు, ఆచార్య విశ్వేశ్వరరావు, ఆచార్య డీవీ నాయుడు, ఆచార్య శోభశ్రీ, ఆచార్య వెంకటరావు, ఆచార్య పోరోస్ రాజు, ఆచార్య పల్లవి, ఆచార్య యుగంధర్, ఆచార్య ఇమ్మానియేల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆధునీకరించిన ప్లేస్‌మెంట్ సెల్ ప్రారంభం

**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో ఆధునీకరించిన ప్లేస్‌మెంట్ సెల్ ను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి శుక్రవారం విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. 1983–87 ఇంజినీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థుల ఆర్థిక సహకారంతో ఈ ప్లేస్‌మెంట్ సెల్‌ను ఆధునీకరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగాల కల్పనలో ప్లేస్‌మెంట్ సెల్ మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ జీవీఆర్ మూర్తితో పాటు ప్లేస్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్లకు పలు సూచనలు చేశారు. ప్లేస్‌మెంట్ సెల్ ఆధునీకరణకు సహకరించిన పూర్వవిద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శశిభూషణ్‌రావు, ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ జీవీఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏయూతో ఐసీటీ అకాడమి ఎంఓయూ




**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ఐసిటి అకాడమి అవగాహన ఒప్పందం చేసుకుంది. ఇటీవల ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత సమక్షంలో ఈ ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, ఐసిటి అకాడమి సిఈఓ హరి బాలచంద్రన్‌లు సంతకాలు చేసారు. ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా ఐసిటి అకాడమీకి నోడల్ కేంద్రంగా ఏయూ నిలవనుంది. అదే విధంగా ఏయూ ఆచార్యులకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్-కమ్యూనికేషన్ టెక్నాలజీ, మేనేజ్‌మెంట్ విభాగాలలో అవసరమైన సేవలను అందిస్తుంది. పరిశ్రమల అనుసంధానితంగా శిక్షణ కార్యక్రమాలను ఐసిటి అకాడమి నిర్వహిస్తుంది. ఈ సేవలను ఏయూతో పాటు అనుబంధ కళాశాలల అధ్యాపకులు సైతం పొందే అవకాశం ఉంది. అదే విధంగా ఏయూ ఆచార్యులు పరిశోధన పత్రాలను ఐటిసి జర్నల్స్‌లో ప్రచురిస్తారు. కార్యక్రమంలో ఏయూ అలుమ్ని అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఇ.శంకరరావు, మీడియా రిలేషన్స్ డైరెక్టర్ ఆచార్య చల్లా రామకృష్ణ, ఐసిటి అకాడమి స్టేట్ హెడ్ దినకర్ రెడ్డి, రీజినల్ మేనేజర్ బి.ప్రవీణ్ కుమార్, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ అత్యుత్తమ నైపుణ్యాలను అధ్యాపకులకు, విద్యార్థులకు అందించే దిశగా ఈ అవగాహన ఒప్పందం నిలుస్తుందన్నారు.

## ఏయూతో యూకే యూనివర్సిటీ ఎంఓయూ




**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో యూకేకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ ద హైలాండ్స్ అండ్ ఐసిలాండ్స్ విద్యా అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి, సౌత్ ఇండియా బ్రిటీష్ కౌన్సిల్ డైరెక్టర్ జనక పుష్పనాథన్‌ల సమక్షంలో ఇటీవల ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, యూకే ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ కమీషనర్ సనమ్ అరోరా ఈ ఎంఓయూపై సంతకాలు చేసారు. అవగాహన ఒప్పందంలో భాగంగా రెండు యూనవర్సిటీలు విద్యా, ఉద్యోగ అంశాల్లో పరస్పరం సహకారం అందించుకోనున్నాయి. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఈ ఎంఓయూలో భాగంగా ఎంబీఏ, ఎమ్మెస్సీ అప్లైడ్ డేటా ప్రోసస్ కోర్సులను రెండు యూనివర్సిటీలు సంయుక్త సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ విద్యార్థి అయినా ఏయూ సహకారంతో ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. యూకే ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా ఈ ఎంఓయూ ద్వారా విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షకు, సూచనలకు అనుగుణంగా ఏయూ విద్యార్థులకు ప్రపంచ టాప్ యూనివర్సిటీ ల్లో ఉన్నత విద్యను అందించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, బేమ్ గ్లోబల్ సొసైటీ సీఈఓ నవిందర్ కక్షీష్, ఏయూ ఇంటర్నేషనల్ అఫైర్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, ఏయూ మీడియా రిలేషన్స్ డైరెక్టర్ ఆచార్య చల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422